**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.26.07-2018.**

# ఆర్.టి.సి బస్సుతో ఒక వ్యక్తిని గ్రుద్ధి మృతికి కారకుడైన కేసులో డ్రైవర్‌కు ఆరు నెలలు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.909/2013, సెక్షన్ 304-ఎ ఐ.పి.సి.** కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, వత్సవాయికి చెందిన రమావత్ లచ్చా(48)కు ది.26.07.2018న 3వ అడిషినల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నిందితునికి ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కేదారేశ్వరపేట, మహాలక్ష్మీ బార్ సమీపంలో ది.13.10.2013వ తేది సాయంత్రం సుమారు 7.00 గంటల సమయంలో పై నిందితుడు ఎపి28జెడ్5014 నెంబరు గల ఆర్.టి.సి బస్సును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి రోడ్డుపై నడుచుకుని వెళ్ళుతున్న విజయవాడ, కబేళా సెంటర్‌కు చెందిన పెంటపల్లి రాంబాబు(40) అను వానిని గ్రుద్దడం వలన మృతిచెందం జరిగింది. ఈ క్రమంలో మీసాల చంద్రరావు(45) ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాయనపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఆర్.వి.ఎస్.కమలాకర రావు గారు కేసు నమోదుచేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణాజిల్లా, వత్సవాయికి చెందిన రమావత్ లచ్చా(48)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి జె.విజయలక్ష్మీ గారు సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 14 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 3వ అడిషినల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు, ఈ రోజు అనగా ది.26.07.2018న నిందితునకు ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---